



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

మన దునియా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 222 | ఫిబ్రవరి 25 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఫొటోల రగడ.. ప్రోటోకాల్ పంచాయతీ!



## షాద్‌నగర్ రాజకీయాల్లో ముదురుతున్న 'వార్'

## వరుస ఘటనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అధికారులు..

## సర్పంచ్‌లు వర్సెస్ ఎమ్మెల్యేగా మారిన పరిస్థితి



**మన దునియా,షాద్‌నగర్:ఫిబ్రవరి 24**

షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కంటే 'ప్రోటోకాల్' వివాదాలే ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒక పక్క అధికార పార్టీ ఎమ్మెల్యే, మరోపక్క ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌ల మధ్య సాగుతున్న ఈ 'ఫోటో కాల్' రగడ.. నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త చిచ్చు రాజేస్తోంది. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, భూమి పూజల సందర్భంగా జరుగుతున్న ఈ అంతర్గత లొల్లి పతాక స్థాయికి చేరుకుంటోంది.

మొగిలిగిద్ద నుంచి కాసులబాదు వరకు.. అదే తీరు!

✓ కొద్ది రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న వరుస సంఘటనలు ఈ వివాదానికి ఆజ్యం పోస్తున్నాయి. మొన్నటికి మొన్న మొగిలిగిద్దలో డిప్యూటీ సీఎం పాల్గొన్న అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని రగడ మొదలైంది. అ వెంటనే విషయం బయటకు పొక్కడంతో తేరుకున్న అధికారులు మళ్ళీ బ్యానర్లను మార్చి వేశారు. ఆ వేడి చల్లారకముందే, నేడు కాసులబాదులో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. ఎమ్మెల్యే పర్యటనల్లో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కనీసం ఫోటోల్లో కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు చోటు దక్కకుండా చేస్తున్నారని సర్పంచ్‌లు బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పిన రేవంత్ రెడ్డి సర్కారు

### కొత్త ఆరోగ్య, ప్రమాద బీమా పథకాలకు కేబినెట్ ఆమోదం

### 60 ఏళ్లలోపు ఉద్యోగి సహజ మరణానికి రూ.10 లక్షల అదనపు సాయం

### జీతంలో 1.5 శాతం కంట్రిబ్యూషన్‌తో కొత్త హెల్త్ స్కీమ్ అమలు

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**

తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి కోసం రెండు కీలకమైన సంక్షేమ పథకాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న సుదీర్ఘంగా జరిగిన కేబినెట్ సమావేశం



## గ్యాస్ సిలిండర్ డెలివరీకి ఎక్స్‌ట్రా డబ్బులు అడుగుతున్నారా? ఈ దోపిడీకి చెక్ పెట్టండి!

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**



మీరు గ్యాస్ బుక్ చేసినప్పుడు వచ్చే బిల్లులో అన్నీ కలిసి ఉంటాయి. కానీ డెలివరీ బాయ్ ఇంటికి రాగానే బిల్లు పైన అదనపు డబ్బులు అడగడం మనం చూస్తుంటాం. ఇవ్వకపోతే దురుసుగా ప్రవర్తించడం లేదా వచ్చే నెల సిలిండర్ ఆలస్యం చేస్తామని బెదిరించడం వంటివి

## ఆదివాసి నిషేధిత భూములను గుంజుకుంటూన్న గిరిజనేతరులను జైలుకు పంపాలి చింత కృష్ణ ఆదివాసి దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ

**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 24 :**



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆదివాసి నాయకపోడు హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గాలి సమ్మయ్య నాయకపోడ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం బూరుగుపేట

# యూరియా 'బ్లాక్' దందా

### బరి తెగిస్తున్న ప్రైవేటు వ్యాపారులు

### అధిక ధరలకు అన్నదాతలకు అంటగడుతున్న వైనం

### బస్తాపై 100 నుంచి 150 అదనంగా వసూళ్లు

### పట్టించుకోని వ్యవసాయశాఖ

**మన దునియా,ములుగు జిల్లా మల్లంపల్లి:ఫిబ్రవరి 24**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో యూరియా బ్లాక్ దందా నడుస్తోంది. యూరియాకు ఉన్న డిమాండ్‌ను కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు అన్నదాతలకు అంటగడుతున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పిన రేవంత్ రెడ్డి సర్కారు

**(మొదటి పేజీ తరువాయి)**

అనంతరం, ఈ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వెల్లడించారు. కొత్తగా ప్రవేశపెట్టనున్న పథకం ప్రకారం, 60 ఏళ్లలోపు సర్వీసులో ఉన్న ఉద్యోగి సహజంగా మరణిస్తే, వారికి అందే రెగ్యులర్ ప్రయోజనాలతో పాటు అదనంగా రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అందించనున్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయలకు పైగా పరిహారం ఇచ్చేలా మరో పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ బీమా పథకాలకు ఉద్యోగుల నుంచి ఎలాంటి ప్రీమియం వసూలు చేయబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో పాటు, ఉద్యోగుల చిరకాల డిమాండ్ అయిన క్యాష్‌లెస్ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ (జునూ)కు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. దీని కింద ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరనుంది. ఈ పథకం కోసం ఉద్యోగులు తమ మూల వేతనం నుంచి 1.5 శాతం చెల్లించనుండగా, అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుంది. ఈ నిధులతో ఏర్పాటు చేసే ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని 652 ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందిస్తారు. లబ్ధిదారులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయాలతో సుమారు 7.56 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది.

## గ్యాస్ సిలిండర్ డెలివరీకి ఎక్స్‌ట్రా డబ్బులు అడుగుతున్నారా? ఈ దోపిడీకి చెక్ పెట్టండి!

**(మొదటి పేజీ తరువాయి)**

జరుగుతుంటాయి.

వాస్తవాలు:

బిల్లులోనే డెలివరీ ఛార్జీలు: మీరు కట్టే గ్యాస్ బిల్లులోనే 'డెలివరీ ఛార్జీలు' కలిసి ఉంటాయి. ఇవి ఆయిల్ కంపెనీలు గ్యాస్ ఏజెన్సీకి చెల్లిస్తాయి.

కస్టమర్ హక్కు: ఇంటి వద్దకు డోర్ డెలివరీ సిలిండర్ చేర్చడం గ్యాస్ ఏజెన్సీ బాధ్యత. బిల్లులో ఉన్న మొత్తం కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ కట్టాల్సిన అవసరం లేదని హెచ్ పి ,ఇండియన్, భారత్ గ్యాస్, కంపెనీలు స్పష్టంగా ప్రకటించాయి.

పరిష్కారం

1. బిల్లు చూపండి: డెలివరీ బాయ్ ఎక్స్‌ట్రా డబ్బులు అడిగినప్పుడు, బిల్లులో ఉన్న అమౌంట్ మాత్రమే ఇస్తానని చెప్పండి. "బిల్లులో లేని అమౌంట్ ఎందుకు కట్టాలి?" అని ధైర్యంగా ప్రశ్నించండి.

2. ఏజెన్సీకి ఫోన్: అతను మొండికేస్తే, వెంటనే మీ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి. "మీ డెలివరీ బాయ్ అదనపు డబ్బులు అడుగుతున్నాడు, దీనిపై మీరు ఏం చర్యలు తీసుకుంటారు?" అని నిలదీయండి.

3. టోల్ ఫ్రీ నంబర్ (1906): ఏజెన్సీ వారు పట్టించుకోకపోతే, ఆల్ ఇండియా గ్యాస్ హెల్ప్‌లైన్ 1906 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి. ఇది అత్యంత పవర్‌ఫుల్ ఆయుధం. ఇక్కడ ఫిర్యాదు చేస్తే సదరు ఏజెన్సీకి భారీ జరిమానా పడుతుంది.

4. ఆన్‌లైన్ పేమెంట్: వీలైతే గ్యాస్ బుక్ చేసినప్పుడే ఆన్‌లైన్‌లో గూగుల్ పే,ఫోన్ పే యాప్స్ పేమెంట్ చేయండి. అప్పుడు డెలివరీ బాయ్‌కి రూపాయి కూడా ఇచ్చే అవకాశం ఉండదు.

## యువతి తండ్రి చన్నేగౌడకు ఈ పెళ్లి ఎంతమాత్రం ఇష్టం లేదు.అల్లుని ఇంటిపై పెట్రోలు పోసి నిప్పు.

**మన దునియా,కర్ణాటక:ఫిబ్రవరి 24**



కర్ణాటక: యువతి ప్రేమించి పెళ్లి చేసుకోగా ఆమె తండ్రి రౌద్రరూప దాల్చాడు, అల్లుని ఇంటికి నిప్పంటించిన సంఘటన మండ్య తాలూకాలోని చుంచగహళ్లి గ్రామంలో శనివారం జరిగింది. వివరాలు.. అదే గ్రామంలో ఒకే వీధిలో నివసించే చెందిన వినోద్, కావ్య ప్రేమించుకున్నారు.ఇద్దరిదీ ఒకే కులం. కానీ యువతి తండ్రి చన్నేగౌడకు ఈ పెళ్లి ఎంతమాత్రం ఇష్టం లేదు. నవంబర్ 19న ఇంట్లో నుంచి పారిపోయి పెళ్లి చేసుకుని దగ్గర్లోనే ఓ చోట కాపురం పెట్టారు. కుమార్తె, అల్లుడు ఏ ఇంటిలో ఉన్నారో తెలుసుకున్న మామ చన్నేగౌడ వెళ్లి ఇంటిలోకి పెట్రోలు పోసి నిప్పంటించాడు. ఆ సమయంలో దంపతులు లేరు. మంటలు వ్యాపించి, ఇంట్లో ఉన్న వస్తువులు, ఫర్నిచర్, టీవీ తదితరాలు కాలిపోయాయి. ఇల్లు పూర్తిగా దెబ్బతినింది. ఇంట్లోని రూ.10 లక్షల నగదు, 250 గ్రాముల బంగారం కూడా కాలిపోయినట్లు వినోద్ కుటుంబీకులు విలపించారు. ఈ సమయంలో చన్నేగౌడ కూడా గాయపడ్డాడు, అతనిని చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఫైర్ సిబ్బంది, పోలీసులు, క్లూస్ టీం చేరుకుని ఆధారాలను సేకరించారు. డీఎస్పీ యశ్వంత్ కుమార్, సీఐ నవీన్ కేసు నమోదు చేశారు. భార్యాభర్తలను మద్దూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన తర్వాత యువతి కుటుంబం గ్రామం వదిలి వెళ్లిపోయింది.

# యూరియా 'బ్లాక్' దందా





**(మొదటి పేజీ తరువాయి)**

మండలంలో యూరియా కొరత లేదు, రైతు భరోసా కేంద్రాల్లో కావాల్సినంత ఉందని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అయితే ఆ పరిస్థితి కనిపించడం లేదు.యాసంగ్ పంట సాగులో డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్, అమ్మోనియా వంటి ఎరువులు కలిపి యూరియాను వాడతారు. దీంతో సహజంగానే యూరియాకు డిమాండ్ ఏర్పడింది. దీనినే ఇప్పుడు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మల్లంపల్లి పరిధిలోని రైతులకు తగినంత యూరియా అందుబాటులో లేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఇదే అవకాశంగా తీసుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

**మల్లంపల్లిలో...**

మల్లంపల్లిలో కొందరు కొందరు ఫర్టిలైజర్స్ వ్యాపారులు బరి తెగించి యూరియా బస్తాను 400 రూపాయలకు విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మల్లంపల్లి వ్యవసాయ మండల్ పరిధిలో వ్యవసాయ పనులు ముమ్మరమయ్యాయి. దీంతో యూరియాకు డిమాండ్ ఏర్పడింది. యూరియాపై ధర రూ.266.66 ఉంది. హమాలీతో కలుపుకుని రూ.279కు విక్రయించుకోవచ్చు. అయితే ఇక్కడ రూ.400 అమ్ముతున్నారు. ఇంత ధర అని రైతులు అడిగితే ఇష్టముంటే తీసుకో.. లేదంటే లేదు, మా దగ్గర లేక బయటి నుంచి తెప్పించాం అంటూ నిర్లక్ష్యంగా న వా ధా న విం న స్తు న్న ట్లు చెబుతున్నారు. ఒక్కో బస్తాపై రూ.130 అదనంగా వసూలు చేస్తున్నా పట్టించుకునే నాధుడు లేడు.




**రైతు భరోసాల్లో కరువు**

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, యూరియా కొరత లేదని రైతు భరోసా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వారందరికీ అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే రైతుభరోసా కేంద్రాల్లో కూడా యూరియా దొరక్కపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మల్లంపల్లి లక్ష్మీ ఫర్టిలైజర్ లో అసలు ఏం జరుగుతుంది పూర్తి ఆధారాలతో మరో సంచికలో...!?

# ఫోటోల రగడ.. ప్రోటోకాల్ పంచాయతీ!

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారుల తీరుపై విమర్శల జడివాన

ఈ ప్రోటోకాల్ పంచాయతీకి అధికారుల అత్యుత్సాహమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారిక కార్యక్రమాల నిర్వహణలో స్థానిక సర్పంచ్‌లను, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "అధికారుల తీరుతోనే ఈ చిన్న గొడవలు పెద్దవిగా మారుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే పనుల వద్ద ఫోటోల కోసం పాకులాడటం కాకుండా, ప్రోటోకాల్ నిబంధనలను పక్కాగా అమలు చేస్తే ఇలాంటి ఇబ్బందులు తలెత్తవు" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గడిచిన రెండు ఏళ్ల కాలంలో సర్పంచులు లేకపోవడంతో అభివృద్ధి పనుల కార్యక్రమాలు ఎలా చేసిన నడిచింది కానీ ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి అధికార ప్రతిపక్ష పార్టీలు సర్పంచ్ పదవీలు దక్కించుకున్నారు. అయితే ఇక్కడ అధికార పార్టీ సర్పంచులు ఉన్న గ్రామాల్లో ఎలాంటి పంచాయతీ లేకున్న ప్రతిపక్ష పార్టీ సర్పంచులు ఉన్న దగ్గర మాత్రం అసలు కథ మొదలు అవుతుంది.

మాటల్లో 'అభివృద్ధి'.. చేతల్లో 'రాజకీయం'!

ఎన్నికల సమయంలోనే రాజకీయం ఉండాలని, గెలిచిన తర్వాత పార్టీలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి కోసం పనిచేద్దామని నేతలు వేదికలపై గొప్పగా చెబుతుంటారు. కానీ, వాస్తవానికి వచ్చేసరికి ఫోటోల్లో కనిపించడం కోసం, క్రెడిట్ కొట్టేయడం కోసం ఒకరినొకరు నెట్టేసుకునే స్థాయికి గొడవలు వెళ్లడంపై సామాన్య ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ 'అంతర్యం' ఆ పెరుమాళ్ళకే తెలియాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

పరిష్కారం ఎమ్మెల్యే చేతుల్లోనే..?

ఈ వివాదాలు మరింత ముదిరి శాంతిభద్రతల సమస్యగా మారకముందే స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, ప్రతిపక్ష పార్టీల సర్పంచ్‌లకైనా, స్థానిక ప్రజాప్రతినిధులకైనా ప్రోటోకాల్ ప్రకారం దక్కాల్సిన గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉందని వారు పేర్కొంటున్నారు. మరి ఈ ఫోటోల రగడకు ముగింపు పడుతుందో లేక "ప్రోటోకాల్ పంచాయతీ" మరింత దూరం వెళ్తుందో వేచి చూడాలి.

## ఆదివాసి నిషేధిత భూములను గుంజుకుంటూన్న గిరిజనేతరులను జైలుకు పంపాలి చింత కృష్ణ ఆదివాసి దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ

గ్రామపంచాయతీ రామిని తిమ్మాపూర్ రెవెన్యూ శివారులో గతంలో ఎన్నో సంవత్సరాల క్రితం ఆదివాసీలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన భూములను అక్రమంగా గిరిజనేతరులు స్వాధీనం చేసుకోవాలని కుటిల ప్రయత్నాన్ని విరమించుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ములుగు కమిటీ సభ్యులు చింత కృష్ణ ఆదివాసి ఎమ్మార్పియస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ లు డిమాండ్ చేశారు అందుగుల మీది గ్రామ మూలమలుపు వద్ద నాయకపోడ్ ఆదివాసులకు సర్వేనెంబర్ 21/దీ/2, లో ఇచ్చిన ప్రభుత్వ భూములను ఆదివాసిలు జీవన అవసరాలలో కిరాణ సామానులకు కొద్ది మొత్తంలో డబ్బులకు ఉమ్మడి అంద్ర ప్రదేశ్ రాష్ట్రం జారీ చేసిన పట్టాదారు పాస్ బుక్ ను తనాఖా పెట్టుకొని ఆదివాసీ నిషేధిత భూములను ఆక్రమించుకోవాలని చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి కడపాక శ్యామ్ మాదిగ తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి కోట సంపత్ ఆదివాసి నాయకపోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ యువసేన వెంకటాపూర్ మండల అధ్యక్షులు కమ్మం వెంకన్ననాయకపోడ్, కుల పెద్ద గంజీ రాకేష్ నాయకపోడ్, ఆదివాసి మాహిళా సంఘం ములుగు జిల్లా నాయకురాలు కమ్మం రమక్క నాయకపోడ్, సంకటి కుమారస్వామీ ముదిరాజ్, సేదా దేవంధర్ నాయకపోడ్, పెరుమాండ్ల సుధాకర్ నాయకపోడ్, జంబూల రాజ్ కుమార్ నాయకపోడ్ తదితరులు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ఏపీలో విభిన్న వాతావరణం.. ఈ జిల్లాల్లో వర్షాలు, అక్కడ మాత్రం ఎండలు

**మన దునియా,ఆంధ్రప్రదేశ్: ఫిబ్రవరి 24**

ఏపీలో కాస్త విచిత్రమైన వాతావరణం కనిపిస్తోంది. ఓ వైపు కొన్ని జిల్లాల్లో ఎండల తీవ్రత కనిపిస్తుంటే.. మరికొన్ని చోట్ల మాత్రం వర్షాలు పడ్డాయి. అల్పపీడనం ప్రభావంతో ఇవాళ, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే ఎండలు కూడా దంచికొడుతున్నాయి. సోమవారం రాయలసీమలో ఏకంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. రాష్ట్రంలో ఇటు ఎండలు, అటు వర్షాలతో విభిన్న వాతావరణం ఉంది.

ఏపీలో కాస్త విచిత్రమైన వాతావరణం

ఓవైపు ఎండలు, ఇటు వర్షాలు కూడా

ఇవాళ, రేపు వర్షాలు పడే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతోంది.. కొద్దిరోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరిగాయి. సోమవారం రోజు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఏకంగా 1 నుంచి 2 డిగ్రీలు పెరిగాయి. కాకినాడ జిల్లా తుని, కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నంద్యాల, కర్నూలు, కడప, అనంతపురంలో కూడా ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ఈ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా 34 డిగ్రీలు దాటాయి. కర్నూలులో అత్యధికంగా 36.2, అనంతపురంలో 36.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఎండల సంగతి అలా ఉంటే.. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం ఇవాళ అల్పపీడనంగా బలహీనపడనుందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ఈశాన్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి బలహీనపడుతుందని అంచనాలు ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మంగళ, బుధవారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఏపీలోని పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని.. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు, పశువుల కాపర్లు చెట్ల కింద నిలబడకూడదన్నారు. ఇదిలా ఉంటే సోమవారం అక్కడక్కడా





చిరుజల్లులు కురిశాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా సాలూరులో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం పడింది.. అలాగే ఈదురుగాలులు కూడా వీచాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో జనాలు ఆశ్చర్చపోయారు. సాలూరులో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఉంది. అయితే ఉన్నట్టుండి వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై.. బలైనమ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వాన కురిసింది. వర్షం దెబ్బకు జనాలు ఇబ్బందిపడ్డారు. మరికొన్ని చోట్ల కూడా చిరు జల్లులు కురిశాయి. అలాగే తెలంగాణలో కూడా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం నుంచి వర్షం మొదలైంది. మొత్తం మీద ఏపీలో విభిన్నమైన వాతావరణం కనిపించింది. ఓవైపు ఎండ దంచి కొడితే.. మధ్యాహ్నం తర్వాత వాతావరణం మారిపోయింది.. సాయంత్రానికి వర్షం పడింది. అయితే ఇక ఎండలు పెరిగిపోతాయని.. ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతాయని అంచనా వేస్తున్నారు.

# పేదల కన్నీళ్ళతో బ్యాంకుల లాభాలు

**మన దునియా,హైదరాబాద్ బ్యూరో:ఫిబ్రవరి 24**

బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల నమ్మకంపై నిలబడిన వ్యవస్థ. ఒక సామాన్య పౌరుడు తన కష్టార్జితాన్ని నా డబ్బు బ్యాంకులో మాత్రమే సురక్షితంగా ఉంటుందని నమ్మి బ్యాంకులో జమ చేసుకుంటాడు . కానీ ఆ భద్రత క్రమంగా భారం అవుతోందనిపిస్తోంది. సేవల పేరుతో విధిస్తున్న ఛార్జీలు, నిబంధనల పేరుతో విధిస్తున్న జరిమానాలు, బ్యాంకును ప్రజల సహాయకారి గా ఉండే దశ నుంచి ప్రజలపై భారమయ్యే సంస్థగా మార్చుతున్నాయా అన్న ప్రశ్న ఈరోజు ప్రతి ఖాతాదారుడి ముందుంది.ఖాతా నిర్వహణ ఛార్జీలు,ఏటీఎం వినియోగ పరిమితులు,ఎస్ ఎం ఎస్ అలర్ట్ రుసుములు, కనీస నిల్వ నిర్వహించలేదన్న కారణంతో విధించే జరిమానాలుఇవన్నీ ఒక్కొక్కటిగా చిన్నవిగా కనిపించవచ్చు. కానీ ఒక పేద లేదా మధ్యతరగతి కుటుంబానికి ఇవన్నీ కలిపి నెలకు, సంవత్సరానికి పెద్ద మొత్తంగా మారుతున్నాయి. బ్యాంకు ఖాతా అనేది పొదుపుకు సాధనంగా ఉండాల్సిన చోట, ఇప్పుడు అదొక ఖర్చు చేసే సాధనంగా మారిపోయింది.ఈ వాస్తవాన్ని గణాంకాలు మరింత నిర్ధారిస్తున్నాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో కేవలం కనీస నిల్వ నిర్వహించలేదన్న ఒక్క కారణంతోనే భారతదేశంలోని బ్యాంకులు ₹4,818 కోట్లను జరిమానాల రూపంలో వసూలు చేశాయి. ఇందులో ప్రైవేట్ రంగ యాంకులు ₹2,772.2 కోట్లు, ప్రభుత్వ రంగ బ్యాంకులు ₹2,045.7 కోట్లు వసూలు చేశాయి. ఇది ఒక ప్రమాదకరమైన ధోరణికి సంకేతం. పేదలు, రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులు తమ ఖాతాల్లో నిరంతరం పెద్ద మొత్తాలు నిల్వ ఉంచలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి వారే ఈ జరిమానాల భారాన్ని మోయాల్సి వస్తోంది. ఆర్థిక సరళీకరణ పేరుతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చిన సామాన్య పౌరుడే, ఇప్పుడు అదే వ్యవస్థలో అత్యధికంగా శిక్షించబడుతున్న వర్గంగా మారుతున్నాడు.చట్టపరంగా చూస్తే, బ్యాంకులు కేవలం వ్యాపార సంస్థలు కావు. ప్రజల డిపాజిట్లతో, ప్రభుత్వ నియంత్రణతో, ప్రజల నమ్మకంతో నడిచే సంస్థలు. అందుకే వాటి మీద సామాజిక బాధ్యత ఎక్కువ. లాభం అవసరమే, కానీ ఆ లాభం ప్రజల అసహాయతను ఆసరాగా చేసుకుని జరిమానాలు విధించుకుంటూ పోతే , అది న్యాయసమ్మతం కాదు. ముఖ్యంగా, ఖాతా తెరిచే సమయంలో క్లిష్టమైన భాషలో, చిన్న అక్షరాల్లో రాసిన నిబంధనలను నిజమైన అవగాహన లేకుండానే అంగీకరించాల్సిన పరిస్థితి ఉండడం, వినియోగదారుల హక్కుల పరంగా తీవ్రమైన అసమానతను సూచిస్తోంది.రాజ్యాంగ కోణంలో ఈ అంశం మరింత కీలకమైనది . జీవించే





హక్కు అనేది కేవలం ప్రాణంతో ఉండడానికే కాదు, గౌరవప్రదమైన జీవనానికి సంబంధించినది. ఆధునిక జీవనంలో బ్యాంకింగ్ అనేది తప్పనిసరి. ఆ తప్పనిసరి వ్యవస్థే ప్రజల మీద నిరంతర ఆర్థిక భారం మోపితే, అది వారి జీవన గౌరవాన్ని దెబ్బతీయడమే. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించి, ఆ తర్వాత అదే లావాదేవీలపై రుసుములు విధించడం విధానపరమైన వైరుధ్యం మాత్రమే కాదుప్రజలతో చేసిన మౌన వాగ్దానానికి విరుద్ధం కూడా.ఇక్కడ అసలు ప్రశ్న ఒక్కటే. బ్యాంకులు ప్రజల కోసం ఉన్నాయా, లేక ప్రజల జేబులకు చిల్లులు వేయడం కోసం ఉన్నాయా? కనీస నిల్వ లేని ఖాతాదారుడిని శిక్షించడమే బ్యాంకింగ్ క్రమశిక్షణ అనుకుంటే, ఆ క్రమశిక్షణ పేదల మీదే ఎందుకు ఎక్కువగా పడుతోంది? ధనవంతులకు కనిపించని కొన్ని రూపాయల ఛార్జీ, ఒక సామాన్య పౌరుడికి రోజువారీ భోజనాన్ని తగ్గించే స్థాయికి చేరుకుంటే, ఆ వ్యవస్థను సంక్షేమాత్మకమని ఎలా పిలవగలం?ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు ఈ విషయాన్ని ఇకనైనా ప్రత్యేక దృష్టి తో చూడాలి. కనీస సేవలు ఉచితంగా అందేలా స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. పేదలు, చిన్న ఖాతాదారులకు ప్రత్యేక రక్షణలు కల్పించాలి. బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల మీద నడిచే శిక్షా వ్యవస్థగా మారకుండా అడ్డుకోవాలి. లేకపోతే, రేపు బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో కనిపించే ప్రతి “చార్జీ” ఒక ఆర్థిక కోత మాత్రమే కాదుప్రజాస్వామ్యంపై పడే ఒక నిశ్శబ్ద గాయం అవుతుంది. ఆ గాయాన్ని గుర్తించకపోతే, భవిష్యత్తులో బ్యాంకులపై ప్రజల నమ్మకం మాత్రమే కాదు, ప్రజా వ్యవస్థలపై విశ్వాసమే క్రమంగా క్షీణించే ప్రమాదం ఉంది.

# భద్రాద్రి జిల్లాలో ఇద్దరు ఎస్ఐలపై ఛీటింగ్ కేసు నమోదు

**మన దునియా,భద్రాద్రి జిల్లా బూర్గంపాడు:ఫిబ్రవరి 24**

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు పోలీసులు ఇద్దరు ఎస్ఐలపై ఛీటింగ్ కేసు నమోదు చేశారు..గతంలో భద్రాచలం టౌన్ ఎస్ఐగా పనిచేసిన మహేష్ పై, అతని తమ్ముడైన మరో ఎస్ఐ రాణాప్రతాప్ పై బూర్గంపాడు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు..వ్యాపారం పేరుతో, 35 శాతం అధికంగా చెల్లిస్తామంటూ కుమారి అనే మహిళ వద్ద రూ. 1.82 కోట్ల మొత్తం తీసుకుని మోసగించారనే అభియోగంపై పోలీసులు ఆ ఇద్దరు ఎస్ఐలపై




ఛీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం.. పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం

**పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడి**
**ఈ నెల 26 నుంచి ‘ఉద్యమి‘ సభ్యత్వ నమోదు కార్యక్రమం**
**జిల్లాలు, లోక్ సభ సభ్యుల వారీగా ఇన్‌ఛార్జుల నియామకం**



**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జనసేన తెలంగాణ విభాగం ప్రకటన విడుదల చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జనసేన పార్టీ ‘ఉద్యమి‘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని ‘ఉద్యమి‘ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు.జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

# ఇద్దరు మగ కవల పిల్లలు ఇద్దరు ఆడు కవల పిల్లలు కు పెళ్లి ఘనంగా జరిగింది.

**నిజాంబాద్ జిల్లాలో అరుదైన ఘటన చోటుచేసుకుంది.**

**మన దునియా,నిజామాబాద్: ఫిబ్రవరి 24**



నిజామాబాద్ : ఒకటి కాదు రెండు జంటలు.కవలలైన యువకులిద్దరు.. కవలలైన అమ్మాయిలను ఒకే ముహూర్తానికి వివాహమాడారు. అదీ.. అంతర్జాతీయ కవలల దినోత్సవం రోజున.జరిగిన అరుదైన వివాహ మహోత్సవానికి కామారెడ్డి జిల్లా కేంద్ర శివారు లింగాపూర్‌లోని కల్యాణ మండపం వేదికగా నిలిచింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌కు చెందిన దుంపటి విజయ్‌కుమార్,వినయ్‌కుమార్‌లిద్దరూ కవలలు. వీరికి ఇదే జిల్లా తాడ్వాయి మండలం దేమీకలాన్ గ్రామానికి చెందిన కవలలు కుమ్మరి కీర్తన, కీర్తితో పెద్దలు వివాహం నిశ్చయించారు. రెండు జంటలు బంధుమిత్రుల సమక్షంలో, వేదమంత్రాల సాక్షిగా ఒక్కటయ్యాయి. నవదంపతులు విజయ్‌కుమార్–కీర్తన, వినయ్‌కుమార్–కీర్తి అందరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు.

# మెట్లపై నుండి జారి పడి భర్త మృతి.. మనస్తాపంతో పెట్రోల్ పోసుకొని భార్య బలవన్మరణం

**మన దునియా,మంచిర్యాల జిల్లా నెన్నెల:ఫిబ్రవరి 24**



మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మమత(30)ను 14 నెలల కిందట ప్రేమ వివాహం చేసుకున్న తాండూరు మండలం చంద్రుపల్లికి చెందిన కుంబాల నరేశ్(34) ఈ నెల 17న నిద్రమత్తులో మెట్లపై ప్రమాదవశాత్తు జారిపడ్డ నరేష్.. తలకు తీవ్ర గాయం కావడంతో కరీంనగర్‌లో ఆసుపత్రికి తరలింపు నరేష్‌ను పరీక్షించి శస్త్రచికిత్స చేసినా జీవచ్ఛవంలా ఉంటాడని తెలిపిన డాక్టర్లు దీంతో తీవ్ర మనస్తాపానికి గురై అదే రోజు రాత్రి కరీంనగర్ – తీగలగుట్టపల్లి రైల్వేట్రాక్ సమీపంలో ఒంటిపై పెట్రోలు పోసుకొని బలవన్మరణానికి పాల్పడిన మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కన్నుమూసిన నరేష్ ఆరు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## గత కొంతకాలంగా భర్త వేధింపులు..రైలు కింద పడి భార్య వైష్ణవి ఆత్మహత్య పల్నాడు జిల్లా గుజ్రాల లో ఘటన.

మన దునియా,పల్నాడు జిల్లా గురజాల:ఫిబ్రవరి 24



భర్త వేధింపులు తట్టుకోలేక భార్య రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన పల్నాడు జిల్లా గురజాల రైల్వే స్టేషన్‌కు సమీపంలో చోటు చేసుకుంది. పట్టాలపై కొన ఊపిరితో ఉన్న వైష్ణవి (35)ని 108 సిబ్బంది ఆస్పత్రిలో చేర్చినా ఫలితం లేకుండా పోయింది. మాచర్ల నుంచి గుంటూరు వెళ్లే ప్యాసింజర్ రైలు కింద పడి చనిపోయినట్లు భావించిన రైల్వే పోలీసులు ఆస్పత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.ప్రకాశం జిల్లా ఇంకొల్లుకు చెందిన కిషోర్ బాబుకు, గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన వైష్ణవితో 9 ఏళ్ల క్రితం వివాహమైంది. కిషోర్ బాబు ఓ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. ఉద్యోగ రీత్యా దంపతులిద్దరూ గురజాలలోని సాయి బృందావన్ కాలనీ నివాసం ఉంటున్నారు. వైష్ణవి కూడా ఓ స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. వీరికి ఆరేళ్ల కుమారుడు రోషన్ ఉన్నాడు. రోషన్ పుట్టిన రెండేళ్ల నుంచి భర్త ఆమెను వేధించడం మొదలుపెట్టాడని బంధువులు చెబుతున్నారు. ప్రవర్తన సరిగా లేకపోవడం, అనుమానించడంతో ఆమె తీవ్రంగా కుంగిపోయింది. గతంలో థైరాయిడ్ ట్యాబ్లెట్లు ఎక్కువగా వేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ విషయం బయటకు రాకుండా కిషోర్ జాగ్రత్తపడ్డాడు. ఇటీవల భర్త, అత్తమామల వేధింపులు ఎక్కువవ్వడం వల్లే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## అప్పు చేసి మృత్యువును కొనుక్కున్నట్టయింది.. ఎయిర్ ఆంబులెన్స్ ప్రమాదంలో విషాదం

**భర్త ప్రాణం కాపాడుకోవడానికి 8 లక్షలు అప్పు చేసి ఎయిర్ ఆంబులెన్స్ బుక్ చేసిన భార్య**

**విమానం కూలడంతో రోగి, అతడి భార్య, మరో బంధువు మృతి**

**ఇద్దరు పైలట్లు, ఇద్దరు వైద్య సిబ్బంది కూడా దుర్మరణం**

మన దునియా ఝార్ఖండ్,చత్రా జిల్లా:ఫిబ్రవరి 24



అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఎలాగైనా బతికించుకోవాలనే తపనతో భార్య ప్రయత్నించింది. స్నేహితులు, బంధువుల దగ్గర అప్పు చేసి ఎయిర్ అంబులెన్స్ అద్దెకు తీసుకుంటే.. అదే విమానం ఆ కుటుంబానికి మృత్యుపాశమైంది. ఝార్ఖండ్ లోని చత్రా జిల్లాలో సోమవారం రాత్రి జరిగిన ఎయిర్ అంబులెన్స్ ప్రమాదంలో రోగి సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.

**గుండెను పిండేసే నేపథ్యం..**

ఝార్ఖండ్‌లోని లాతేహార్ జిల్లా చాంద్వాకు చెందిన సంజయ్ (41) ఒక చిన్న హోటల్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత వారం తన హోటల్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో సంజయ్ తీవ్రంగా గాయపడ్డాడు (65% కాలిన గాయాలు). స్థానిక ఆసుపత్రిలో చికిత్స ఫలించకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు.

**చివరి ఆశగా ఎయిర్ అంబులెన్స్..**

పేదరికంలో ఉన్నప్పటికీ సంజయ్‌ను బతికించుకోవాలనే ఆశతో ఆ కుటుంబం తెలిసిన వారి దగ్గర దాదాపు రూ. 8 లక్షలు అప్పు చేసి ఎయిర్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసింది. సోమవారం సాయంత్రం రాంచీ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఈ విమానంలో సంజయ్‌తో పాటు అతడి భార్య అర్చన, బంధువు ధ్రువ్ కుమార్ కూడా ఉన్నారు.

## భార్యను హత్యచేసి నగలు ఎత్తుకెళ్లిన భర్త మెదక్‌లో సంఘటన..

మన దునియా,మెదక్ జిల్లా తూప్రాన్:ఫిబ్రవరి 24



మెదక్ జిల్లా తూప్రాన్: ఇల్లరికం వచ్చిన భర్త భార్యను హత్యుచేసి నగలను ఎత్తుకెళ్లాడు. ఈ సంఘటన మండల కేంద్రమైన చేగుంట స్టేషన్ రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంటకు చెందిన ఉప్పరి వరలక్ష్మి(35)కి, ఏపీ నెల్లూరుకు చెందిన త్రిమూర్తులుతో 2015లో వివాహుహుమైంది. త్రిమూర్తులు చేగుంటకు ఇల్లరికం వచ్చి జీవనం సాగిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి సమయంలో వరలక్ష్మిని పారతో తలపై మోది హత్య చేశాడు. అనంతరం పుస్తెలతాడు, నగులు, డబ్బులు, సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయాడు. గ్రామస్తుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి పంచనామా నిర్వహించారు. మృతురాలి బావ సాయిబాబా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వరలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్... సీఎం చంద్రబాబు కొత్త విధానం

- **ఉత్తమ పనితీరు కనబరిచే వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశం**
- **రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి, ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం**
- **ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన**
- **టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

మన దునియా,ఆంధ్రప్రదేశ్: ఫిబ్రవరి 24



ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు.క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు. "ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

**ఆసుపత్రులు, దేవాలయాలపై ప్రత్యేక దృష్టి**

వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుద్ధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.

**రెవెన్యూకు ఫ్రెష్ లుక్.. టెక్నాలజీతో అవగాహన**

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి. ఈ శాఖకు ఒక ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించాలి. రెవెన్యూ సేవలను పూర్తిగా ఆటోమేషన్ పరిధిలోకి తెస్తాం. ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసీబీని రంగంలోకి దించాల్సి వస్తుంది. సరిగా పనిచేయని తహసీల్దార్లను పక్కనపెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు" అని హెచ్చరించారు.అదేవిధంగా, తాగునీటి సరఫరాలో నాణ్యతను కాపాడాలని, ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు. ల్యాబ్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించి, నివారణ చర్యలు చేపట్టాలని రవాణా శాఖకు సూచించారు. ప్రభుత్వం టెక్నాలజీ సాయంతో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మీ-సేవ కేంద్రాలు, డ్వాక్రా సంఘాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, వైద్యారోగ్యం, దేవదాయ, రవాణా, పట్టణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోతన నగర్ కల్వర్టు నిర్మాణం వివాదం..!


**భూ బాధితుల ఆవేదన మేయర్‌కు దళితులపై చిన్న చూపా?**

**అభివృద్ధి పేరుతో దళితులకు అన్యాయం చేస్తున్నారా?**

**కల్వర్టు ఇరువైపుల సమానంగా భూమి తీసుకోవాలని డిమాండ్**

మన దునియా,వరంగల్:ఫిబ్రవరి 24











వరంగల్ నగర పరిధిలోని పోతననగర్‌లో కల్వర్టు నిర్మాణం వివాదానికి దారితీసింది. ప్రైవేటు భూమిలో నాలా నిర్మాణం చేపడుతున్నారని స్థానిక భూ బాధితులు ఆరోపిస్తున్నారు. దాదాపు 26 ఫీట్ల వెడల్పుతో, సుమారు 200 గజాల స్థలం ఆక్రమణకు గురైందని వారు చెబుతున్నారు.బాధితుల వాదన ప్రకారం, కల్వర్టు విస్తరణలో రెండు వైపులా సమానంగా భూమి తీసుకోవాల్సి ఉండగా, దళితులు నివసించే వైపు 20 ఫీట్లు తీసి, నగర మేయర్‌కు దగ్గరి సంబంధం ఉన్న వ్యక్తుల వైపు కేవలం 5 ఫీట్లు మాత్రమే తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. "ఇది ఎక్కడి న్యాయం?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు."అభివృద్ధికి మేము ఎప్పుడూ అడ్డుకాదు. కానీ నష్టం జరిగితే అందరికీ ఒకే విధంగా ఉండాలి. ఒకరికి అల్లం, ఇంకొకరికి బెల్లం అన్నట్టుగా వ్యవహరించడం సరికాదు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూమి విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని, ఆస్తి అన్యాక్రాంతమైందని వారు పేర్కొంటున్నారు.అధికారులను ప్రశ్నిస్తే స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా పనులు ప్రారంభించారని వారు వాపోతున్నారు. కల్వర్టు పై నిర్మించిన బేస్‌మెంట్‌పై మళ్లీ నిర్మాణం చేపట్టాలని సూచించడం మరింత అన్యాయమని బాధితులు అంటున్నారు."కల్వర్టు నిర్మాణంలో కొందరు అక్రమార్కులతో చేతులు కలిపి మాకు అన్యాయం చేస్తున్నారు. దళితులమని చిన్నచూపు చూస్తున్నారా?" అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై ప్రజాసంఘాలు కూడా స్పందించాయి. బాధితులకు న్యాయం చేయాలని, ఇరువైపులా సమానంగా భూమి తీసుకునే విధంగా ప్రణాళిక మార్చాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ, కమిషనర్లు మారినా సమస్యకు పరిష్కారం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు టెంటు వేసి నిరసన చేపట్టారు. అధికారులు స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని, అందరికీ సమాన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పసిపాప మృతికి కారణమైన అగ్రకులోన్మాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**శ్రీశైలం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు**

**మన దునియా,మహబూబాబాద్ కొత్తగూడెం:ఫిబ్రవరి 24**

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే జరిగిన ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మేర మల్లన్న జాతర సందర్భంగా చాకలి(రజక )కుటుంబంపై ఆధిపత్య రెడ్డి కుల దౌర్జన్యం ప్రదర్శించి, ఐదు నెలల పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు ఇ శ్రీశైలం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూడాలని వారు అన్నారు. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులు ఉద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఇతర అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే ఐదు నెలల పసికందును హత్య చేయడం మానవత్వానికకే మచ్చ, అత్యంత క్రూరత్వం ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయి మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కులనిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు.




## నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటన మీద సీఎం రేవంత్ రెడ్డి స్పందించి నిందితులైన ఎనిమిది మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

**అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్**

**మన దునియా,నర్సంపేట:ఫిబ్రవరి 24**

నర్సంపేట పట్టణంలో ని తన కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అఫ్జల్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి నాగరాజు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఒక బీసీ చాకలి సామాజిక వర్గానికి చెందిన కుటుంబం మీద దాడి చేసి పసిపాప ప్రాణాలు తీసిన ఘోరమైన సంఘటన మీద సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చట్టబద్ధమైన అన్ని చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఈ సంఘటన తీవ్రంగా ఖండిస్తూ దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు కుమ్మెర గ్రామంలో జరిగిన పసికందు మరణం తెలంగాణ రాష్ట్రాన్ని దుఃఖంలో ముంచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మానవత్వం లేని రాక్షసత లక్షణాలు కలిగిన వారు మాత్రమే ఇలాంటి ఘోరమైన ఘటనలకు పాల్పడతారని అన్నారు ఇలాంటి రాక్షస స్వభావంతో కలిగిన సామాజిక వర్గానికి చెందిన గణేష్ కుటుంబం మీద దాడి చేసిన వారి రెండు నెలల పాప ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన ఎనిమిది మంది రెడ్డి సామాజిక మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే జైలుకు పంపాలని గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు మానవ విలువలను ఉన్న ఎవరు సహించరాని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలంగాణ రాష్ట్రానికి యావత్ ప్రపంచానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు గణేష్ సతీమణి మౌనిక ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ కనుక ఆమెను కూడా కులం పేరుతో దూషించి భయంకరంగా దారి చేసిన శ్రీనివాస్ రెడ్డి పై మరియు ఇతర రెడ్డి కులస్తుల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్య కేసు నమోదు చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు ప్రభుత్వము వెంటనే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు




# పోటీ పరీక్షల ఒత్తిడి.. తండ్రిని అత్యంత దారుణంగా చంపిపేలిసిన కొడుకు

**చదువులిఉద్యోగంలిపెళ్లిలిపిల్లలు..**

**మన దునియా,ఉత్తరప్రదేశ్: ఫిబ్రవరి 24**

తల్లిదండ్రులు ఒత్తిడి చేయని సందర్భం ఏదైనా ఉందా? ముందు చదువుకో.. మంచి లైఫ్ వస్తుందంటారు. ఆ తర్వాత మంచి ఉద్యోగం తెచ్చుకోమంటారు. ఆ తర్వాత పెళ్లైతే కానీ సెటిల్ కావు అంటారు. ఆ తర్వాత మరి మాకు మనుమడో మనుమరాలో ఎప్పుడు ఇస్తున్నావ్ అంటారు. అసలు వీళ్లు ఒత్తిడి చేయని సందర్భం ఉంటుందా?ఇంకో విషయం.. తల్లిదండ్రులు సమాజంలో కాస్త పలుకుబడి, డబ్బు కలిగిన వారైతే.. ఆ పిల్లల మీద ప్రెజర్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు చెప్పబోయే సంఘటన కూడా అలాంటిదే.తండ్రి ఒక పాథాలజీ ల్యాబ్ ఓనర్.. ఊరిలో గొప్ప గుర్తింపు. కొడుకు బీకాం పాసై ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. నిత్యం కాంపిటేటీవ్ ఎగ్జామ్స్ రాయమని తండ్రి పోరు. ఒత్తిడి భరించలేని ఆ టీనేజర్.. ఏకంగా తండ్రిని తుపాకీతో కాలిల్చి.. ఆ తర్వాత శలివాలిన్ని ముక్కలు చేసేశాడు.ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన మన్వేంద్ర ప్రతాప్ సింగ్‌కు ఆకాశ్ సింగ్ అనే కొడుకు ఉన్నాడు. మన్వేందర్ వర్ధమాన్ పాథాలజీ అనే ల్యాబ్‌కు ఓనర్. ఇక కొడుకు ఆకాశ్ ప్రతాప్ సింగ్ బీకాం పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. ఈ నెల 20న పోటీ పరీక్షల విషయంలో తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ జరిగింది. కోపంలో తండ్రిని తుపాకీతో కాల్చాడు. ఆ తర్వాత వాళ్లింట్లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఖాళీగా ఉన్న గదిలోకి తండ్రి శవాన్ని తీసుకెళ్లి.. ముక్కలుగా కోలిసేలిశాడు. కొన్ని ముక్కలను దగ్గర్లోని సదోర్న అనే గ్రామంలో పడేశాడు. కొన్నింటిని ఇంట్లోనే ఒక డ్రమ్ములో వేశాడు.మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానంతో కొడుకును ప్రశ్నిస్తే.. అసలు విషయాలు బయటకు వచ్చాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో శవానికి సంబంధించిన పీస్‌లు కూడా దొరికాయి. ఇదీ జరిగిన సంగతి.



## మామిడి పూత రాలిందనే మనస్తాపంతో మామిడి రైతు ఆత్మహత్య

**మన దునియా మంచిర్యాల్ చెన్నూర్:ఫిబ్రవరి 24**

మారిన వాతావరణ పరిస్థితులతో మామిడి పూత మొుత్తం రాలిపోముడం.. పూతును కాపాడేందుకు చేసిన ప్రయుత్నాలు ఫలించకపోవడంతో మునస్తాపం చెంది ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో జరిగింది. పట్టణంలోని కొుత్త గూడెం కాలనీకి చెందిన మామిడి రైతు ఎల్లబోయిన మల్లేశ్ (47)కు రెండెకురాల మామిడితోట ఉంది. ఈ ఏడాది దండిగా పూత రావడంతో మంచి దిుగుబడి వస్తుందని ఆశించాడు. అయితే వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా మామిడిపూత రాలిపోయింది.పూతను కాపాడేందుకు రసాయన ఎరువులు పిచికారీ చేసినా నిరాశే మిగిలింది. దీంతో శనివారం సాయంత్రం మామిడి తోటకు వెళ్లొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లి రాత్రయినా తిరిగి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు తోట దగ్గరికి వెళ్లి చూడగా పురుగుల మందు తాగి అపస్మరక స్థితిలో పడి ఉన్నాడు. స్థానిక అస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రి తీసుుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు.



## తల్లి కలలను నిజం చేయడం కంటే మించిన సంతోషం మరొకటి లేదు.

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**

హైదరాబాద్‌కు చెందిన ఒక కుమారుడు తన తల్లికి విమానం ఎక్కాలనే చిరకాల కోరికను తీర్చి, ఆమె ముఖంలో వెలకట్టలేని చిరునవ్వును నింపాడు. ప్రతి తల్లి తన జీవితాంతం పిల్లల ఎదుగుదల కోసమే పరితపిస్తుంది, కానీ తన సొంత చిన్న చిన్న కోరికలను మాత్రం ఎప్పుడూ బయటపెట్టదు. ఆ తల్లికి విమాన ప్రయాణం చేయాలనేది ఒక పెద్ద కల. ఆ కలను అర్థం చేసుకున్న కొడుకు, ఆమెను హైదరాబాద్ నుండి ఢిల్లీకి విమానంలో తీసుకువెళ్లి సర్ప్రైజ్ ఇచ్చాడు. మొదటిసారి ఆకాశంలో విహరిస్తున్నప్పుడు ఆమె కళ్ళలో కనిపించిన ఆనందం, ఆశ్చర్యం మాటలకు అతీతం. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా, మనల్ని ఈ స్థాయికి చేర్చిన తల్లిదండ్రుల కలలను గౌరవించడం మన బాధ్యత. డబ్బుతో మనం ఎన్నో వస్తువులను కొనవచ్చు, కానీ తల్లిదండ్రుల కళ్ళలో చూసే ఇటువంటి 'మరుపురాని ఆనందాన్ని' కొనలేము. ఈ ఘటన చూస్తుంటే, తల్లిదండ్రులు మనకోసం చేసిన త్యాగాలకు మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి ఇదే అనిపిస్తుంది.



## తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు.

**మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్న సమావేశాలు**

**మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**

**మార్చి 20న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయం**




**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 16 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సమావేశాల తొలిరోజైన మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తారు. అనంతరం మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుపుతారు. మార్చి 20వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ పై ఉన్న ధ్యాస..
# పేదలకు ప్రాణం పోసే హెల్త్ సిటీ పై లేదు..







- మాజీ మంత్రి హరీష్ రావు
- దేవాదుల పనులు చేయడం చేతగాక మంత్రులకో డెడ్ లైన్, ముఖ్యమంత్రికో డెడ్ లైన్ పెడుతూ దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కార్ ఆగమాగం చేస్తోంది.
- కేసీఆర్ గారికి మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే.. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను కావాలనే నత్తనడకన సాగిస్తున్నారు.
- రేవంత్ రెడ్డికి కమీషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ' మీద లేదు.
- వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభించకపోతే.. బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతాం.
- దమ్ముంటే అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా, కెమెరాలు తిప్పకుండా సాగునీటి ప్రాజెక్టులపై చర్చకు రావాలి.
- నాడు కేసీఆర్ హయాంలో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంజీఎం ఆసుపత్రి.. నేడు కాంగ్రెస్ పాలనలో ఎలుకలు, పందికొక్కులకు అడ్డాగా మారింది.
- బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు మానుకొని ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం మీద ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి.

**మన దునియా,వరంగల్ జిల్లా: ఫిబ్రవరి 24**

వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో హరీష్ రావు వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆసుపత్రి పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్:

మా దెబ్బకే సీఎంకు సోయి వచ్చింది మొన్న మేము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపాం. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఉంచాం. ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారు. ఇది బీఆర్ఎస్ విజయమే కాదు, రైతుల విజయం.డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. పనులు కావడం లేదు. మంత్రులు దేవాదుల ప్రాజెక్టు తమ ప్రాధాన్యత అని పదేపదే చెప్తున్నారు, కానీ చేతల్లో మాత్రం అది వారికి చివరి ప్రాధాన్యతగా మారింది. కేసీఆర్ ప్రభుత్వంలో 7300 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించాం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్చి 2026 నాటికి పూర్తి చేస్తామంటే, ఉత్తమ్ కుమార్ రెడ్డి 2027 మార్చి డెడ్ లైన్ పెట్టారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఏమో 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మరో కొత్త డెడ్ లైన్ పెట్టారు. రోజుకో డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టులో అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదు.భూసేకరణకు నిధులు విడుదల చేయడం చేతకాని రేవంత్ రెడ్డి, ఉన్న మోటార్లను నడపలేక రైతుల పంటలు ఎండిపోయేలా చేస్తున్నాడు. రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరిపై అనేక బ్యారేజీలు నిర్మించి, 312 కిలోమీటర్ల మేర గోదావరిని నిండుకుండలా సజీవంగా ఉంచింది.

9 ఏళ్లలో మేం 48 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే, మీ రెండున్నరేళ్లలో కనీసం లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా?

ఇరిగేషన్ మీద అసెంబ్లీలో మాట్లాడతామని ముఖ్యమంత్రి అంటున్నారు. మేము మీ సవాల్‌ను స్వీకరిస్తున్నాం. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు.. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందాం.మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయనను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, నెక్స్ట్ రివ్యూలో ఆయన్ను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమే.

నీ సొంత క్యాబినెట్ మంత్రికే ఏమీ తెలియదని నువ్వే చెప్తుంటే, ఇక నువ్వు వేరే వాళ్లతో ఎలా పనులు చేయిస్తావు రేవంత్ రెడ్డి?



దేవాదులను పక్కనపెట్టి ఆంధ్రాకు నీళ్లు ఎలా వదులుతున్నావో, నల్లమల సాగర్ కు ఎలా సహకరిస్తున్నావో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ముందు ఆ 10 శాతం పనులు పూర్తి చేసి రైతుల పొలాలకు నీళ్లివ్వు.బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోంది. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సింది. కేసీఆర్ గారు ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేది. కానీ కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదు. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ..కేసీఆర్ గారు కట్టిన ఈ హెల్త్ సిటీ మీద లేదు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి.రోగుల బంధువుల కోసం కేసీఆర్ గారు ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది.

రోడ్ నెట్వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారు.

కేసీఆర్ గారికి మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం. ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు కావాలో బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి పెట్టింది. కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారు. 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలి.ఇంతవరకు రిక్రూట్మెంట్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా? నోటిఫికేషన్ ఇచ్చారా? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు? పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా? లేక బస్తీ దవాఖానానా? ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు? బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టాం. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండి. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతాం ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా మారింది. వరంగల్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అసలు సోయి ఉందా? ఎంజీఎం పరిస్థితి చూస్తే వార్తలు రాసి రాసి పత్రికా విలేకరులే విసిగిపోయారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వరంగల్ వచ్చినా ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా? రెండున్నరేళ్లలో ఆరోగ్య మంత్రి అటువైపు వెళ్లారా? ఎంజీఎం ఇప్పుడు ఎలుకలు, పందికొక్కులకు నివాసంగా మారింది. వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మంచాలు లేవు. టెస్టులకు మెటీరియల్ లేదు.బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో 250 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేశాం. కానీ ఇప్పుడు ఆపరేషన్ థియేటర్లలో ఏసీలో నీళ్లు కారుతున్నాయని థియేటర్లనే మూసేశారు. రోగులను హైదరాబాద్ కు పంపిస్తున్నారు. మేము కేథలాబ్ లు, మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మీ చేతిలో పెడితే, వాటిని నడిపించే సత్తా కూడా మీకు లేదు. ఎక్స్‌రే మిషన్లు పనిచేయవు. ఆయుష్ ఆసుపత్రిలో మందులు లేవు. ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి. పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారు. ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించండి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చింది. ఉద్యోగులకు 1% కంట్రిబ్యూషన్ తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించాం. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోంది. కేసీఆర్ గారు 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా? రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డ్ ఇచ్చారా? జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలి. లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయి. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. నిన్న వరంగల్‌లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్‌ను, ఆమన్‌గల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుంది. కేసీఆర్ గారి మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## భార్య పక్కనే తన విగ్రహం పెట్టుకున్న ముఖ్య నాయక్.




**మన దునియా,జనగామ జిల్లా: ఫిబ్రవరి 24**

జనగామ జిల్లా: భాగస్వామి చనిపోతే విగ్రహం ఏర్పాటు చేయడం అక్కడక్కడా చూస్తుంటాం. భార్య మరణాన్ని తట్టుకోలేక విగ్రహం ఏర్పాటు చేసిన ఓ భర్త.. ఆమె పక్కనే నేనుండాలి అంటూ తన విగ్రహం పెట్టుకున్నాడు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం చిప్పరాళ్లబండ తండాకు చెందిన భూక్య నానునాయక్. ఆయనకు దస్లీతో వివాహమై అరవై ఏళ్లు అయ్యింది. ఆమె ఏడాదిన్నర క్రితం కన్నుమూసింది. భార్య భౌతికంగా లేకపోయినా.. జ్ఞాపకమై నిలవాలని తన వ్యవసాయ భూమిలో దస్లీ విగ్రహాన్ని పెట్టాడు నానూ నాయక్. ఏనాటికైనా ఆమె ధరిచేరతానని.. బతుకులోనూ, మరణంలోనూ, చివరికి విగ్రాహాల్లోనూ ఆమెకు తోడుగా ఉండాలని భావించాడు. బతికుండగానే తన విగ్రహాన్ని తయారు చేయించి దస్లీ విగ్రహం పక్కన ముసుగేసి ఉంచాడు. తన మరణానంతరం విగ్రహాన్ని ఆవిష్కరించాలని సంతానాన్ని కోరాడు.

## పైన పటారం...లోన లొటారం

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో**

**పాత మున్సిపల్ కార్యాలయం**




**మన దునియా,సూర్యాపేట జిల్లా: ఫిబ్రవరి 24**

కొత్త బిల్డింగు పైన చూడటానికి బయట భాగం అద్దాలమేడ సూపర్ బిల్డింగ్ ఎక్సలెంట్ ఎంతో అందంగా ఉంది అని అనిపిస్తుంది కానీ లోపలికి వెళ్తే అసలు రంగు బయటపడుతుంది అంతా దుమ్ముతో నిండి మరుగుదొడ్ల మూత్రాల కంపుతో కార్యాలయం కంపు కంపు గబ్బు గబ్బు అష్ట దరిద్రంగా అధ్వాన స్థితిలో ఉన్నది చుట్టుపక్కన వ్యాపారస్తులకు పబ్లిక్ టాయిలెట్లు లేక ఇది నిర్మించిన నాటినుండి ఇందులో ఉన్న టాయిలెట్లను వాడుకుంటున్నారు మూత్రాల మరుగుదొడ్ల విసర్జనకు వాడుకుంటున్న చుట్టుపక్కన వ్యాపారస్తులు వాడుకుంటున్నారు కానీ నీరు లేక అదే శుభ్రం చేసే పరిస్థితి లేక అదేవిధంగా బిల్డింగ్ సంరక్షణ బాధ్యత ఎవరికి చెప్పకపోవడంతో ఎవరు చూసుకునే పరిస్థితి లేనందున ఈ బిల్డింగ్ దుస్థితి ఇలా ఉందని ప్రజలు అంటున్నారు ఇంతే కాకుండా మద్యం సీసా బాటిల్లు ప్లాస్టిక్ కవర్లు చెత్త చెదారం బిల్డింగు కింది భాగంలో ఉన్న వెనక సైడు దర్శనమిస్తున్నాయి వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ బిల్డింగ్ లో ఉన్న అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు

## నర్సింహసాగర్ లో 55 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం



**మంగపేట(మన దునియా న్యూస్ ) పిబ్రవరి 24**

గౌరవ మంత్రి సీతక్క గారి చొరవతో నర్సింహాసాగర్ గ్రామములో 55 లక్షల రూపాయలతో మంజూరు చేసిన సిసి రోడ్లని ప్రారంభించడం జరిగింది.

## రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు



**మన మంగపేట(మన దునియా న్యూస్) పిబ్రవరి 24**

పరీక్షలు రాస్తున్న తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క.

## హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్ గుట్టు రట్టు చేసిన పోలీసులు..

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 24**



హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు..

# సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని సస్పెండ్ చేయాలి

ఏటూరునాగారం:

మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 24:

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఏటూరునాగారంలో పరిపాలన పారదర్శకత లోపించి గిరిజనుల అభివృద్ధి పట్ల శాపంగా మారిందని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటినీలాద్రి తీవ్రంగా ఆరోపించారు ప్రస్తుతం పని చేస్తున్న ప్రాజెక్టు అధికారి తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనా గిరిజనులకు జవాబుదారీగా లేకపోవడం ఐటీడీఏలో ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో స్పష్టంగా అర్థమవుతోందని నీలాద్రి తెలియజేశారు ఐటీడీఏలో కొంత సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 1 - 11 - 2024 లో దరఖాస్తు చేయగా నేటికీ సంవత్సరం 4 నెలల దాటినా కాళ్ళకు ఉన్న చెప్పులు అరిగిన కానీ సమాచారం ఇవ్వకుండా ఆఫీస్ చుట్టూ తీపిస్తున్నారు పైగా ఆఫీసులోని కొందరు అధికారులతో ఈ సమాచారం నీకెందుకు నువ్వు ఏం చేస్తావు అని బెదిరింపులకు పాల్పడుతున్నారు సమాచార హక్కు చట్టం కమిషనర్ కు అప్పీల్ చేసినా కమిషనర్ ఎదుట హాజరు కాకుండా తప్పించుకోవడం చేస్తున్నారని పి.ఒ సమాచారం ఇవ్వకుండా ఎవరిని కాపాడడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు చట్టం ప్రకారం భారత రాజ్యాంగం ప్రకారం పి.ఓ ఆ చట్టాలనే ఉల్లంఘిస్తూ దిక్కరిస్తూ విధుల పట్ల బాధ్యతరాహిత్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే ఐటీడీఏలో ఐఏఎస్ అధికారులు ఉన్నా గిరిజనులకు శూన్యమేనా అనే ఆందోళన ఆదివాసీలలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు గిరిజన సంఘాల నాయకులు ప్రశ్నిస్తే ఆఫీసులోని కొందరితో ఫోన్లు చేపించి వారికి ఏం కావాలో అడిగి తెలుసుకోని వారికి ఆశ చూపెట్టడం మీకు అది ఇస్తా ఇది ఇస్తా అని మభ్య పెట్టడం అలా చేసి వారి ద్వారా తన పరిపాలన మీద విరుద్ధంగా పేపర్ ప్రకటనలు రాకుండా మేనేజ్ చేస్తూ ఆదివాసి ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా కండిస్తున్నాము ప్రభుత్వం వెంటనే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు అధికారిని సస్పెండ్ చేసి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో తుడుం దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు



# తిలక్ తొందరపడకు.. ఛేజ్‌మాస్టర్ అవ్వాలంటే కోహ్లీలా ఆడు..!





స్వదేశంలో ఫేవరెట్‌గా.. మూడో ప్రపంచకప్ వేటలో దూసుకెళ్తున్న భారత జట్టుకు దక్షిణాఫ్రికా బ్రేకులు వేసింది. ఆల్‌రౌండ్ షోతో టీమిండియాను ఓడించి.. సూర్యకుమార్ యాదవ్ (ాబతీఝఎబఝతీ ీఖఝజ)సేన బలహీనతలను బట్టబయలు చేసింది. తుది జట్టులో మార్పులు, టాపార్డర్ వైఫల్యం ప్రధాన కారణాలు కాగా.. ఓ ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయే వారే కరువవ్వడం విజయావకాశాల్ని ఘోరంగా దెబ్బతీసింది. వెస్టిండీస్ చేతిలో జింబాబ్వే చిత్తుగా ఓడిన వేళ.. భారత్ సెమీస్ అవకాశాలు మిణుకుమిణుకుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో యువ క్రికెటర్ తిలక్ వర్మ(ుఅశ్రీఖఎ ఝతీఝ)కు మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ (Mohammad Kaif) విలువైన సలహా ఇచ్చాడు. పొట్టి ప్రపంచకప్‌లో ఒకేఒక ఓటమి భారత్‌ను పునరాలోచనలో పడేసింది. జట్టు కూర్పు.. ఆటగాళ్ల ఫామ్‌ను బేరీజు వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పకనే చెప్పింది. వరుసగా విఫలమవుతున్న ఓపెనర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మలపై వేటు వేసి.. సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఎందుకంటే.. సూపర్ 8లో తొలి ఓవర్లోనే ఇషాన్ కిషన్ ఔట్ కావడంతో బాధ్యతగా ఆడాల్సిన తిలక్.. పొడగరి పేసర్ యాన్సెన్‌ను టార్గెట్ చేయబోయి వికెట్ కీపర్ చేతికి దొరికాడు. అనవసరంగా వికెట్ ఇచ్చేశాడని ఈ యంగ్‌స్టర్‌ను సునీల్ గవాస్కర్ గట్టిగానే విమర్శించాడు. ఇక మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ.. తిలక్‌కు విలువైన సలహాలు ఇచ్చాడు. మూడో స్థానంలో విరాట్ కోహ్లీ మాదిరిగా ఇన్నింగ్స్ నిర్మించాలని యువ బ్యాటర్‌కు బోధించాడు.

## జాతీయ కబడ్డీ టోర్నీకి వేళాయె

**నేటి నుంచి వడోదరాలో ప్రారంభం**

వడోదరా: అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఏకేఎఫ్ఐ) ఆధ్వర్యంలో వడోదరా వేదికగా 72వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ మంగళవారం మొదలుకానుంది. ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగే టోర్నీలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 31 జట్లు బరిలో ఉన్నాయి. పీకేఎల్ గత సీజన్‌లో మెరుపులు మెరిపించిన ప్లేయర్లతో పాటు సీనియర్లు టోర్నీలో సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టాప్-3 రైడర్లు ఆయాన్ లోచబ్, దేవాంక్ దలాల్, భరత్ హుడా, అశు మాలిక్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు గత పీకేఎల్ సీజన్‌లో 64 ట్యాకిల్ పాయింట్లతో అదరగొట్టిన దీపక్‌శంకర్(తమిళనాడు), ఆదిత్య షిండే(మహారాష్ట్ర), నితేశ్‌కుమార్(హర్యానా), అనిల్(హిమాచల్‌ప్రదేశ్), ఉదయ్ పార్తె(మధ్యప్రదేశ్) తమ రాష్ట్ర జట్ల తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.




## యువజన నాయకుడు పై కత్తులతో కర్రలతో దాడికి ప్రయత్నించిన రౌడీషీటర్

**మన దునియా,బోనకల్:ఫిబ్రవరి 24**



గోవిందపురం గ్రామంలో రోజు రోజుకి మితిమీర పోతున్న రౌడీ షీటర్ లక్ష్మణ్ ఆగడాలు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఉమ్మినేని రమేష్ పొలం వద్ద ఉండగా రౌడీ షీటర్ తమ్మరపు లక్ష్మణ్ మరియు తన అనుచరులతో కత్తులు కర్రలతో దాడికి ప్రయత్నించగా రమేష్ కేకల వేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు సంఘటన స్థలానికి చేరుకునే సరికి వారు పారిపోయారు గతంలో ఒక పంచాయతీ విషయంలో తమ్మరపు లక్ష్మణ కు న్యాయం జరగలేదని ఉమ్మినేని రమేష్ పై కక్ష పెట్టుకొని దాడికి పాల్పడ్డాడని యువజన నాయకుడు రమేష్ అన్నారు అదేవిధంగా రెండు సంవత్సరాల క్రితం ఒక హత్య కేసులో 16 మందిరిని అన్యాయంగా ఇరికించారు ఆ కేసులో ఉమ్మినేని రమేష్ ముద్దాయిగా ఉన్నాడు ఆ కేస్ తీర్పు త్వరలో రానున్నది కనుక రమేష్ పై అన్యాయంగా దాడులు చేస్తూ లేనిపోని విషయాలపై బురద జల్లుతూ అతనిపై చెడు ప్రచారం చేస్తూ కొంతమంది వ్యక్తులు ఇలాంటి నీచ నికృష్ట చర్యలకు పాల్పడుతున్నారు రౌడీ షీటర్ లక్ష్మణ్ నుండి మా యువజన నాయకున్ని రక్షించాలని బోనకల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కు విన్నవించారు తమ్మరపు లక్ష్మణ అనే రౌడీషీటర్ మరియు తన అనుచరులు ప్రశాంతంగా ఉన్న ఊరిని శాంతి భద్రతలకు ఆటంక కలిసే విధంగా దాడులకు ప్రయత్నిస్తున్నాడు అతనిపై గతంలో ఎస్సీ అట్రాసిటీ రెండు కేసులు మరియు మూడు కేసులు మొత్తం ఐదు కేసులు ఉన్నవి రౌడీ షీటర్ నుండి మా ఊరిని కాపాడాలని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరుకుంటున్నాము

## అకాల వర్షం అపార నష్టం:

**నేలమట్టమైన మొక్కజొన్న తోటలు**

**మన దునియా,ఖమ్మం,ఫిబ్రవరి 24**



అకాల వర్షం చింతకాని మండలంలోని రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. ముఖ్యంగా నాగిలిగుండ గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటలు గాలివాన ధాటికి పూర్తిగా నేలమట్టమయ్యాయి. చేతికి వస్తుందనుకున్న పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. తీవ్ర నష్టం పంట కోతకు వచ్చే సమయంలో వచ్చిన ఈ వర్షం వల్ల మొక్కజొన్న కంకులు నేలపాలై కుళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది. పెట్టుబడి వృథాఎకరానికి వేల రూపాయలు ఖర్చు చేసి, రేయింబవళ్లు కష్టపడి పెంచిన పంట ఇలా నేలమట్టం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ప్రభుత్వానికి విన్నపంఅకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని నాగిలిగుండ రైతులు వేడుకుంటున్నారు.ప్రకృతి ప్రకోపానికి బలియైన అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, నష్టాన్ని అంచనా వేసి రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు“కళ్ల ముందే పంట నేల రాలింది.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోకపోతే అప్పుల పాలు కావడం ఖాయం.“ బాధిత రైతు, వేపూరి రాంబాబు నాగిలిగుండ

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండలి సమావేశానికి హాజరైనారు


**పంచాయతీ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య**

**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 24:**



ములుగు జిల్లా మంగపేట మండలం నుండి ఉపాధి హామీ సమావేశానికి ఇంతవరకు హాజనా ఏకైక వ్యక్తి ఉపాధి హామీ పనులపై పలు రకాల సమస్యలగురించి మాట్లాడిన గుమ్మడి సోమయ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండలి సమావేశానకి హాజరు అయిన గుమ్మడి జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకం మండలి సమావేశానికి పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరు అయ్యారు.మంగళవారం హైదరాబాద్ ఎర్రమంజిలోని మిషన్ భగీరథ కార్యాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన 9వ రాష్ట్ర ఉపాధి హామీ మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ చీ. శ్రీధర్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, సభ్యులు గుమ్మడి సొమయ్య,బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం గుమ్మడి సోమయ్య మాట్లాడుతు ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలొ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు.మహాత్మాగాంధి ఉపాది హామీ పథకాన్నికొనసాగించాలని తీర్మానం చేసినట్టు వివరించారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న విబిజీ రాంజీ తో కూలీలు నష్టపోతారని.కూలీలకు ఉపాధి హక్కుగా లభించే ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని కొనసాగించాలని తీర్మానం చేసినట్టు వివరించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టం అమలు, కల్పించిన పని దినాలు, చేపట్టిన పనులు, సామాజిక ఆస్తులు మౌలిక వసతుల కల్పనపై చర్చించినట్టు వివరించారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం




## మొదలైన విజయ్-రష్మిక పెళ్లి సందడి.. పూల్ పార్టీతో వేడుకల ప్రారంభం

**ఉదయ్‌పూర్‌లో స్నేహితుల కోసం పూల్ పార్టీ, ప్రత్యేక డిన్నర్**

**26న వివాహం, మార్చి 4న హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్**

**'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్' పేరుతో పెళ్లిని ప్రకటించిన జంట**

**అతికొద్ది మంది బంధుమిత్రుల సమక్షంలో జరుగుతున్న వేడుకలు**

టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 26న పెళ్లి పీటలెక్కనున్న ఈ జంట, తమ ప్రీ-వెడ్డింగ్ వేడుకలను స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య మొదలుపెట్టింది. సోమవారం రాత్రి అత్యంత సన్నిహితుల కోసం పూల్ పార్టీ, క్యాండిల్‌లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఉదయ్‌పూర్‌లోని ఆరావళి పర్వత శ్రేణుల్లో ఉన్న విలాసవంతమైన ఐటీసీ మెమెంటోస్ హోటల్ ఈ వేడుకలకు వేదికైంది. తొలి రోజు వేడుకల్లో భాగంగా స్నేహితులతో కలిసి పూల్ వాలీబాల్ ఆడుతూ విజయ్, రష్మిక సందడి చేశారు. అనంతరం జపనీస్ థీమ్‌తో ప్రత్యేకంగా అలంకరించిన ప్రదేశంలో క్యాండిల్‌లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ ఫొటోలను రష్మిక సోషల్ మీడియాలో పంచుకున్నారు. నాప్‌కిన్‌లపై కూడా అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'విరోష్' అని ఎంబ్రాయిడరీ చేయడం విశేషం. ఫిబ్రవరి 22న ఈ జంట తమ వివాహాన్ని అధికారికంగా ప్రకటించింది. అభిమానులు తమకు పెట్టిన 'విరోష్' పేరునే తమ పెళ్లికి పెట్టుకుంటున్నట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించారు. ఈ రోజు (ఫిబ్రవరి 24) మెహందీ, రేపు (ఫిబ్రవరి 25) హల్దీ, సంగీత్ కార్యక్రమాలు జరగనున్నాయి. 26న జరిగే వివాహానికి కేవలం 50 మంది సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నారు. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో సినీ ప్రముఖులు, స్నేహితుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు.

## విడాకుల తర్వాత కుంగిపోయా.. నా జీవితంలోకి రాజ్ రావడం నా అదృష్టం: సమంత

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి మనసు విప్పి మాట్లాడారు. మాజీ భర్త నాగ చైతన్యతో విడాకుల తర్వాత తాను ఎదుర్కొన్న తీవ్ర మానసిక వేదన, ఆ తర్వాత దర్శకుడు రాజ్ నిడిమోరుతో మొదలైన కొత్త జీవితం గురించి ఓ ఇంటర్వ్యూలో భావోద్వేగంగా పంచుకున్నారు. ఆమె మాటలు ఇప్పుడు అభిమానులను, సినీ వర్గాలను కదిలిస్తున్నాయి.నాగ చైతన్యతో విడాకుల అనంతరం తాను మానసికంగా పూర్తిగా కుంగిపోయానని సమంత గుర్తుచేసుకున్నారు. "ఆ సమయంలో నా ప్రపంచాన్ని నేను పూర్తిగా మూసేశాను. మానసికంగా చాలా బలహీనపడ్డాను. ఇకపై జీవితంలో ఎవరినీ నమ్మకూడదని, ఇంకొకరిపై ఆధారపడకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. ప్రేమ అనే భావన మళ్లీ నా జీవితంలోకి వస్తుందని అస్సలు ఊహించలేదు" అని ఆమె తెలిపారు. అలాంటి క్లిష్ట సమయంలో దర్శకుడు రాజ్ నిడిమోరు తన జీవితంలోకి రావడం ఒక అదృష్టమని సమంత పేర్కొన్నారు. "అలాంటి స్వచ్ఛమైన ప్రేమను, స్నేహాన్ని స్వీకరించగలిగే సున్నితత్వం నాలో ఇంకా మిగిలి ఉండటం నా అదృష్టం. ఇప్పుడు నేను ఒక మంచి బంధంలో ఉన్నాను. దానివల్లే మునుపటి కంటే మెరుగైన వ్యక్తిగా మారగలిగాను. రాజ్ లాంటి వ్యక్తి నా జీవితంలోకి రావడమే దానికి కారణం" అని ఆమె ఎమోషనల్ అయ్యారు. తనలో వచ్చిన ఈ మార్పును తన స్నేహితులు కూడా గుర్తించారని సమంత సంతోషం వ్యక్తం చేశారు. "కొద్దిరోజుల క్రితం నా పాత స్నేహితురాలు ఒకరు నన్ను కలిసి, తర్వాత ఒక వాయిస్ నోట్ పంపింది. 'ఇప్పుడే నువ్వు నిజంగా ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఉన్నట్టు అనిపిస్తోంది. ఇకపై నువ్వు ఏదీ నటిస్తున్నట్టు లేదు' అని చెప్పింది. ఆ మాటలు నా హృదయాన్ని తాకాయి" అని వివరించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ సెట్స్‌లో 2021లో తొలిసారి కలుసుకున్న సమంత, రాజ్ మధ్య పరిచయం బలమైన బంధంగా మారి, గతేడాది వారి వివాహానికి దారితీసింది. ప్రస్తుతం సమంత తన సొంత బ్యానర్‌పై 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తున్నారు. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యవహరిస్తూ ఆమెకు పూర్తి అండగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితంలోని ఒడిదుడుకులను అధిగమించి కొత్త ప్రయాణం ప్రారంభించిన సమంతకు సోషల్ మీడియాలో అభిమానులు మద్దతు తెలుపుతూ శుభాకాంక్షలు చెబుతున్నారు.





## ఐశ్వర్య అర్జున్ కి మిగిలింది చేదు అనుభవమే!

**ఇటీవలే వచ్చిన 'సీతా పయనం'**

**టాలీవుడ్ కి పరిచయమైన ఐశ్వర్య అర్జున్**

**దర్శక నిర్మాతగా రిస్క్ తీసుకున్న అర్జున్**

**నిరాశపరిచిన సినిమా ఫలితం**

తెలుగు తెరకి వారసులుగా హీరోలు పరిచయం కావడం సాధారణమైన విషయమే. అయితే సీనియర్ హీరోల కూతుళ్లు హీరోయిన్స్ గా ఎంట్రీ ఇవ్వడమనేది ఈ మధ్యనే కాస్త ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జున్ కూతురు ఐశ్వర్య హీరోయిన్ గా టాలీవుడ్ లో అడుగుపెట్టింది. ఇక్కడ తన తొలి సినిమాగా 'సీతా పయనం' చేసింది. అర్జున్ ఈ సినిమాకి నిర్మాతగా .. దర్శకుడిగా వ్యవహరించడం విశేషం. అయితే ఈ సినిమా ఫలితం నిరాశపరిచిన విషయం తెలిసిందే. నిజానికి అర్జున్ కూతురు కోలీవుడ్ లో హీరోయిన్ గా అడుగుపెట్టి చాలాకాలమే అయింది. అప్పట్లోనే ఆమె తెలుగులో కూడా చేసి ఉండవలసింది. అయితే ఆమె టాలీవుడ్ వైపుకు రావడంలో చాలా ఆలస్యం చేసింది. నిజానికి ఈ సినిమా కోసం అర్జున్ టాలీవుడ్ లో చాలా వరకూ చుట్టబెట్టారు. ఎంతోమందిని కలుసుకున్నారు. ప్రమోషన్స్ వైపు నుంచి ఈ సినిమాను ఆడియన్స్ కి చేరువగా తీసుకుని వెళ్లడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అయితే అవేవీ ఆశించిన ప్రయోజనాన్ని మాత్రం ఇవ్వలేకపోయాయి. ఈ సినిమా విషయంలో రెండు రకాల అభిప్రాయాలు వినిపించాయి. అర్జున్ తన కూతురు సినిమాను తాను డైరెక్ట్ చేయకుండగా ఉండవలసిందనీ, నిర్మాతగా ఆయనే ఉండటం మంచిదైందని చెప్పుకున్నారు. ఎందుకంటే ఆర్థికపరమైన విషయాల వైపు నుంచి ఆయనకి విమర్శలు లేకుండా పోయాయి. కథలో అనవసరమైన విషయాల సంఖ్య పెరగడం, హీరోయిన్ తో పాటు హీరో కూడా కనెక్ట్ కాకపోవడం మైనస్ అయింది. మొత్తానికి ఈ సినిమా ఐశ్వర్య అర్జున్ కి చేదు అనుభవాన్నే మిగిల్చిందని చెప్పాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com